# చెల్లెమ్మా Lyrics in Telugu

నీ చిన్ని పాదం... అడుగేయగానే
ఉప్పొంగిపోయింది నా ప్రాణమూ
నీ నవ్వుదీపం... వెలిగించగానే
వొదిలేసిపోయింది ఒంటరితనమూ

తొలిసారి నిన్ను... చేతుల్లొమోసీ
ముడివేసుకున్నాను తీపిబంధమూ

చెల్లెమ్మా నువ్వు పుట్టాకే
అన్నలా నేనుపుట్టానే
వందజన్మలూ... వేయిజన్మలూ
తోడుగా నీకువుంటానే

చెల్లెమ్మా నువ్వు వచ్చాకే
గుండెకే సందడొచ్చిందే
దారిచూపే వేలిచివర్నై
నిన్ను నడిపిస్తూవుంటానే

నే ఎపుడూ కలలే కననీ
ఓ వరమై ఎదురే నిలిచావే
జాబిల్లిని నీకోసం తెద్దామంటే
నువ్వేఒక జాబిలిలా వున్నావు తెలుసా

నీకోసం నా ఒడిని... ఉయ్యాల చేస్తానూ
నిదరొచ్చి బజ్జుంటే... జోలాలీ అవుతానూ
నీ బుజ్జి పిడికిట్లో... దాచేసుకుంటాను
నా పంచప్రాణాలనీ...

చెల్లెమ్మా నువ్వు పుట్టాకే
అన్నలా నేనుపుట్టానే
వందజన్మలూ వేయిజన్మలూ
తోడుగా నీకువుంటానే

చెల్లెమ్మా నువ్వు వచ్చాకే
గుండెకే సందడొచ్చిందే
దారిచూపే వేలిచివర్నై
నిన్ను నడిపిస్తూవుంటానే

నీ చిన్ని పాదం... అడుగేయగానే
ఉప్పొంగిపోయింది నా ప్రాణమూ

ఆ నదికే పరుగే వస్తే
నీలాగే వుంటుందే బహుశా
నీ అల్లరి చూసిందో సీతాకోకా

నీ స్నేహం కావాలని రాదా నీ వెనకా

కోతి కొమ్మచ్చాట ఆడేసుకుందాము
ఇసుక లోన గూళ్ళు కట్టేసుకుందాము
తిట్టేసుకుందాము కొట్టేసుకుందాము
కలిసిపోదాము

చెల్లెమ్మా నువ్వు పుట్టాకే
అన్నలా నేనుపుట్టానే
వందజన్మలూ వేయిజన్మలూ
తోడుగా నీకువుంటానే

చెల్లెమ్మా నువ్వు వచ్చాకే
Bharatlyrics.com
గుండెకే సందడొచ్చిందే
దారిచూపే వేలిచివర్రై
నిన్ను నడిపిస్తూవుంటానే.

---

*More Lyrics from [Bro]*

BHARAT lyrics